# పత్రికా ప్రకటన

తేది: 10-04-2018.

## ఐదుగురు పాత నేరస్థులపై ఎన్‌డిపిఎస్ చట్టం క్రింద కేసులు నమోదు

### *నిందితుల వద్ద నుండి 650 గ్రాముల గంజాయి స్వాధీనం*

డీడీ గ్యాంగ్ (డేరింగ్ & డేషింగ్) పేరుతో ఒక ముఠాగా ఏర్పడి గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవిస్తూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఐదుగురు పాత నేరస్థులను ది.9.4.18న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో భవానీపురం పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 650 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులపై ఎన్.డి.పి.ఎస్. చట్టం క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది.

అరెస్ట్ చేసిన ఐదుగురు నిందితులు పాత నేరస్థులు. అల్లర్లు, దోపిడీలు, బెదిరింపులు, కొట్లాటలు, దొంగతనాలకు సంబంధించి వీరిపై గతంలో కేసులు నమోదై ఉన్నాయి. నిందితుల్లో గుంటూరు ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తిపై రౌడీషీట్ మరియు క్రైం సస్పెక్ట్ షీట్, ముత్యం నాగరాజు అనే వ్యక్తిపై క్రైం సస్పెక్ట్ షీట్ మరియు మరో ముగ్గురు వ్యక్తులు సాయిదుర్గా వరప్రసాద్, శివరామకృష్ణ, విజయబాబులపై వేరువేరు పాత కేసులు ఉన్నాయి. ఐదుగురు కలసి డీడీ గ్యాంగ్ పేరుతో ఒక ముఠాగా ఏర్పడి గంజాయి సేవిస్తూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు.

## నిందితులు మరియు స్వాదీనం చేసుకున్న గంజాయి వివరాలు :

1) విజయవాడ భవానీపురం, ప్రియదర్శిని కాలనీకి చెందిన గుంటూరు ప్రవీణ్ కుమార్ కుమార్ అలియాస్ ప్రవీణ్ (27)పై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ మరియు క్రైమ్ సస్పెక్ట్ షీట్‌లు నమోదై ఉన్నాయి. (250 గ్రాముల గంజాయి)
2) విజయవాడ భవానీపురానికి చెందిన ముత్యం నాగరాజు (21)పై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ సస్పెక్ట్ షీట్ నమోదై ఉంది. (100 గ్రాముల గంజాయి)
3) విజయవాడ భవానీపురం, ప్రియదర్శిని కాలనీకి చెందిన పెద్దిశెట్టి సాయిదుర్గా వరప్రసాద్ (21) ప్రస్తుతం రామవరప్పాడు బెల్లం వారి వీధిలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై గతంలో భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పలు పాత కేసులు నమోదై ఉన్నాయి. (100 గ్రాముల గంజాయి)
4) విజయవాడ భవానీపురం, ప్రియదర్శిని కాలనీకి చెందిన పెద్దిశెట్టి శివరామకృష్ణ (20) ప్రస్తుతం రామవరప్పాడు బెల్లం వారి వీధిలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై గతంలో భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో పలు పాత కేసులు నమోదై ఉన్నాయి. (100 గ్రాముల గంజాయి)
5) విజయవాడ హెచ్.బి.కాలనీకి చెందిన మేడిశెట్టి విజయబాబు (21)పై పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి పోలీస్‌స్టేషన్‌లో పాత కేసు నమోదై ఉంది. (100 గ్రాముల గంజాయి)

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవించేందుకు, శాంతి భద్రతలు పరిరక్షించి, విజయవాడను సురక్షిత మరియు నేర రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై పలు సంస్కరణలు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వివిధ రకాల నేరగాళ్లపై కఠిన వైఖరిని అవలంభిస్తూ వారిపై ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో నగరంలో రౌడీయిజం, గూండాయిజం అనే పదాలకు ఆస్కా రం లేకుండా నగరంలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు మరియు వివిధ రకాల పాత నేరగాళ్ళకు కౌన్సిలింగ్ నిర్వహించి పాత నేర ప్రవృత్తిని విడనాడాలని, శాంతి భద్రతలకు, సామాన్య ప్రజాజీవనానికి ఇబ్బందులు కలగజేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరుగుతోంది.

నగరంలో ఉన్న రౌడీషటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం లేదా వివిధ నేరాలకు పాల్పడితే ప్రజలు వెంటనే డయల్ 100కు సమాచారం అందించిన పక్షంలో వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-- xx --